## హిమాలయ ముస్కాన్ కార్యక్రమానికి

# పివి సింధు మద్దతు




తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 03 మార్చి 2025 | పేజీలు-18



## పాలమూరును పసిడి పంటల జిల్లాగా

# మారుస్తా

- చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది వనపర్తి
- వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి
- ఐదేళ్ల క్రితం వనపర్తిలో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు
- వాళ్లకి ఆడబిడ్డలు చలాకీ కాళ్చి వాత పెట్టాలి
- తెలంగాణలో మోడీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చారు
- పాలమూరును పసిడి పంటల జిల్లాగా మారుస్తా
- వనపర్తి బహిరంగ సభలో సీఎం. రేవంత్ రెడ్డి

2





## ప్రజల్లోకి టిఆర్ఎస్ నేతలు వస్తే

# నిలదీయండి

- కేటీఆర్, హరీష్ సంస్కారహీనంగా మాట్లాడుతున్నారు
- మార్చి 31 లోగా రైతు భరోసా జమ పూర్తి చేస్తాం
- ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లోగా స్వయం ఉపాధి పథకాలకు 6,000 కోట్లు
- తెలంగాణ రైజింగ్ ను కెసిఆర్ కుటుంబం అడ్డుకోలేదు
- వనపర్తి సభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ..............

## రెండున్నర సంవత్సరాల్లో విమానాశ్రయం పూర్తి



- కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు
- చరిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోంది- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

2

## నూతన మహిళా వ్యాపారవేత్తలను తయారుచేయటం లక్ష్యంగా పెట్టుకున్నాం





# ప్రజల్లోకి టిఆర్ఎస్ నేతలు వస్తే నిలదీయండి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 02(ప్రజా జ్యోతి):** పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బి ఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఆనాడు మీ పాలనలో ఎందుకు చేయలేదని బి ఆర్ఎస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను సాగిస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గడి నుంచి ఏనాడు బయటికి రాని పెద్దమనిషి తో పాటు కేటీఆర్ హరీష్ లు సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం బాధాకరమన్నారు. పదేళ్లపాటు దోచుకోవడానికి అలవాటు పడిన బిఆర్ఎస్ నేతలు, తాము అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పదేళ్లు పాలించిన మీరు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

మార్చి 31 లోగా రైతు భరోసా జమ....

గత బిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం ఒక సీజన్లో రైతుబంధు ఎగవేసిన తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 7,660 కోట్ల రైతుబంధును జమ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు 5,000 ఇస్తే తమ ప్రభుత్వం ఎకరాకు 6,000 చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు అదనంగా 2,000 కలిపి 12,000 చెల్లిస్తుంది అని తెలిపారు. ఇప్పటికే రెండో విడత రైతు భరోసాను ప్రారంభించామని 9,660 కోట్ల రైతు భరోసా నిధులను మార్చి 31 లోగా జమ చేస్తామని తెలిపారు. దళిత కు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న ఆ సన్యాసి మాట తప్పడమే కాకుండా దళితులను మోసం చేశారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసంఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనిఅన్నారు. గృహ జ్యోతి కింద గ్యాస్ సిలిండర్ రూ .5,00 లకె ఇస్తున్నామని ఇందుకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 4,440 కోట్లను ఇప్పటికే చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయని బి ఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని, గత 15 సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం 16 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు సరఫరాలో ఒక్క క్షణం ట్రిప్ కాకుండా నాణ్యమైన విద్యుత్ ని ఇస్తున్నామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14,870 కోట్ల ను డిస్కంకు రైతుల పక్షాన ప్రభుత్వం డబ్బులు చెల్లించిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం 200 యూనిట్లను ఉచితంగా ఇస్తున్నామని, ఇందుకుగాను ప్రభుత్వం డిస్కంకు 1,689 కోట్లను చెల్లించిందన్నారు. రైతులు వేసిన పంటలు పకృతి వైపరీత్యాలతో దెబ్బతింటే రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ రైతుల తరఫున 1,514 కోట్లు కట్టామన్నారు. సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ చొప్పున చెల్లిస్తున్నామని, ఇందుకు గాను 1,804 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత 10 ఏళ్ల బి ఆర్ఎస్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ లకు కాస్మెటిక్స్ డైట్ చార్జీలను ఒక్క రూపాయి ఇవ్వలేదని, తమ ప్రభుత్వం పెద్ద మనసుతో 40 శాతం పెంచిందన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉన్న సన్నాసులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. రెసిడెన్షియల్ స్కూల్ కు సంబంధించి ఏ ఒక్క భవనం నిర్మించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 60 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి ఒక్కొక్క స్కూల్కు రూ. 2,00 కోట్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం నిత్యం 18 గంటల పాటు పనిచేసి సంపాదించిన ప్రతి పైసాను ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుందన్నారు

**వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం ....**

వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు తర్వాత తమ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు 6,000 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూపులకు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల లోగా 6,000 కోట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2,200 జరిగిందన్నారు.విద్యార్థి దశ నుంచి ఇక్కడి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారు అన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులు మైనార్టీ బీసీల గురించి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించ లేదన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల భారం వేసినప్పటికిని, తమ ప్రభుత్వం ఏమాత్రం అధైర్య పడకుండా కార్యక్రమాలను కొనసాగిస్తుందని, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు లిఖించదగిందన్నారు రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇందుకుగాను 22,000 కోట్లను మూడు నెలల్లో వేసిన చరిత్ర తమ ప్రభుత్వాన్ని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట ప్రజలను మోసం చేసిందని , తమ ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 7 వేలఇళ్లను మంజూరు చేసి, మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇండ్లను నిర్మించడం కోసం ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసామన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం దావూస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1,80,000 కోట్ల అగ్రిమెంట్లను చేసుకుని వచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఎన్ని కుట్రలు చేసినా ఏ మాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

## పాలమూరును పసిడి పంటల జిల్లాగా మారుస్తా

**వనపర్తి ప్రతినిధి, మార్చి 02(ప్రజా జ్యోతి):** పాలమూరు ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసి పాలమూరు పసిడి పంటల జిల్లాగా మారుస్తా అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి నియోజకవర్గం పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వనపర్తి తో నాకు అనుబంధం ఉంది.. వనపర్తి నాకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చింది.. వనపర్తి నుంచి సర్వం నేను నేర్చుకున్న.. రాజకీయాల్లో నేను రాణించడం లో వనపర్తి పాత్ర ఉంది..వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది.. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది.ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు..వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి..వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ.25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలి..బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి..మా ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశాం.రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నాం.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.బీఆర్ఎస్ ,బీజేపీ వాళ్లకి ఆడబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలి.. 10 యేళ్లలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి.బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలి.150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారు..దాని కోసం 4500 కోట్ల రూపాయలు చెల్లించాం.స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.. సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు.. వనపర్తి సాక్షి గా ఈ రోజు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చాం...రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయి.స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత నాదే.. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం.ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా.అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం..1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశాం..ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించాం..ప్రభుత్వ పాఠశాలను నిర్వహించే బాధ్యత ను స్వయం సహాయక సంఘాలకు మహిళలకు ఇచ్చాం...రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నాం.. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు క్రియాశీలకంగా పనిచేశారు.. 10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి..ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చాం...ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి.. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించాం..పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదు..పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారు..వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదు.. బీమా,కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? .ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..?ఎస్ ఎల్ బీసీ పదేళ్ల పాటు పడాగ పెట్టడం తో కుప్పకూలిపోయింది.. ఈ పాపం కేసీఆర్ ది కాదా..? ఆంధ్రావాళ్లు రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే గుడ్లప్పగించి కుంటు కేసీఆర్ చూడలేదా..? ప్రగతి భవన్ కు జగన్ ను పిలిచి పంచభక్ష పరమాన్నం పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాది రాయి వేసింది కేసీఆర్ కాదా..? రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా..?.మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు..? పాలమూరు ద్రోహి కేసీఆర్.. కృష్ణా జలాలు ఆంధ్రా తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనే ...కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారింది.. పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాను.. పాలమూరు ను పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యేడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు.. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు.. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారు...మా పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా..? పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త కేసీఆర్ నువ్వు చెప్పే హరికథలు, పిట్టకథలు నడవు ...తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి.. నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు..మెట్రో విస్తరణ అనుమతులు , మూసీ నది ప్రక్షాళనకు నిధులు , రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నాడు..

# మాతృశ్రీ నగర్ లో 5కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న గరికపాటి రామ్మోహన్

**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాతృశ్రీ నగర్ 5కె రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో పాల్గొన్న. మాజీ పార్లమెంట్ సభ్యులు గరిక పాటి రామ్మోహన రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఆదివారం మాదాపూర్ డివిజన్ , మాతృశ్రీ నగర్లో నిర్వహించిన 5కె రన్ అండ్ ఫన్ కార్యక్రమంలో జె.కే ఇన్ఫ్రా ఎలైట్ ఛైర్మెన్ పట్టాభిరాం ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి రామ్మోహనరావు తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, రోజు మనం ఒక గంట రన్నింగ్ లేదా వ్యాయామం చేయడానికి కేటాయించాలని కోరారు, మనం ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత చురుకుగా పని చేయగలమని, ఈ కార్యక్రమం గత 4 నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కాలనీ వాసులకు అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్



కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు, కోటేశ్వర రావు, గుండె గణేష్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీను, విజయేందర్, కిరణ్, ప్రసాద్, కాలనీ వాసులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాలేజీల ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి: ఏఐఎస్ఎఫ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 02 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఇజ్జత్ నగర్లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏ ఐ ఎస్ ఎఫ్ శేరిలింగంపల్లి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు టి.నితీష్ కార్యదర్శి జె.ధర్మతేజ మాట్లాడుతూ. మండలంలోని ,నారాయణ, శ్రీ చైతన్య, మూడులెస, అలిన్ ,బన్సల్ ,ఆకాష్ , రీజన్స్ ,శ్రీ వశిష్ట , వంటి కార్పొరేట్ కాలేజీలు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి నిబంధనలను ఉల్లంఘిస్తూ, పదో తరగతి పరీక్షలు పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని. ఈ కార్పొరేట్ కాలేజీలు తల్లిదండ్రుల పై ఒత్తిడి తెచ్చి, విద్యార్థులను బలవంతంగా అడ్మిషన్ల కోసం ప్రేరేపిస్తున్నాయని. ప్రభుత్వం అనుమతి ఇవ్వకముందే అడ్మిషన్లు చేపట్టడమే కాకుండా, అధిక ఫీజులు వసూలు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నాయని వారు అన్నారు. ఈ అక్రమ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



విద్యా రంగంలో పారదర్శకతను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు అధికారిక ప్రక్రియ ప్రకారమే అడ్మిషన్లు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నితీష్ తోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నూతన మహిళా వ్యాపారవేత్తలను తయారుచేయటం లక్ష్యంగా పెట్టుకున్నాం

**- మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలి**

**- శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం**

**కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :**



ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (డబ్ల్యుఐఎస్ఇ) - బి2బి ఎక్స్పో 2025 హైదరాబాద్లోని గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఓడబ్ల్యు ఈ నేషనల్ కాన్ఫరెన్స్కు శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరై మహిళా వ్యాపారవేత్తలకు, బి2బి కార్యక్రమాల కు తన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్సి ఓడబ్ల్యూఈ (కాన్ఫడరేషన్ అఫ్ ఉమెన్ ఇంట్రెప్రెనేర్స్) మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి మరియు వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో మొత్తం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. అలాగే 40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు) 70 పైగా సెల్లర్లు పాల్గొన్న బి2బి ఎక్సపో ఈవెంట్ జరిగింది. ఇందుమతి శ్రీరంగం ఈ సమ్మిట్లో శ్రీరంగం ఫౌండేషన్ తరపున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇందుమతి శ్రీరంగం తన ప్రసంగంలో తెలిపారు. సిఓడబ్లుఇ తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు.

# శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గం ప్రజల పై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. శ్రీ చిత్తారమ్మ తల్లి అనుగ్రహంతో ఈ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, మోటే శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్, వీర లాల్, శ్రీనివాసరెడ్డి, గుమ్మడి ఆంజనేయులు, అరువ వెంకట్, భూపతి రెడ్డి, నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ టీవీ మరియు రష్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం బీజేపీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద బిగ్ టీవీ మరియు రష్ హాస్పిటల్ వారు డాక్టర్ నవీన్ రెడ్డి మరియు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమంలో పాల్గొని ప్రతి యొక్కరు ఈ యొక్క వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరచుకోవాలని గ్రామ ప్రజలను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, పెద్దింటి సాయిలు, ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, అరవింద్, సతీష్, మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, మానస్ గౌడ్,పద్మా రెడ్డి, వాని, లక్ష్మి, దీపిక, అంజయ్య, వీరేశం, శ్రీకాంత్, మహేష్, వర్మ, మూర్తి, ఈశ్వర్, శ్యామ్, శివ, వరుణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కర్నెవెంకట్




**బషీరాబాద్ మార్చి 2 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల మైల్వార్ గ్రామానికి చెందిన మండల కేవీపీఎస్ అధ్యక్షుడు కర్నె వెంకట్, బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కృష్ణ శ్రీకాంత్ అంబదాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు..



**పరిగి, మార్చి 02 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామం లో రైతుల పొలాల్లో విద్యుత్ తీగలు చేతులకు తాకేలా వేలాడుతూ ప్రమాద కరంగా ఉన్నాయని ముదిరాజ్ సంగం యువ నాయకులు చిల్ల చంద్ర శేఖర్, చిల్ల గోపాల్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, పుట్టపహాడ్ గ్రామంలో ప్రజలు పొలాల్లో తాత్కాలికంగా కర్రలే విద్యుత్ స్తంభాలుగా మార్చుకొని వ్యవసాయ పనులు చేసుకుంటున్న దుస్థితి నెలకొందని చెప్పారు. గాలి దుమారం వచ్చినప్పుడు విద్యుత్ వైర్లు బాగా కిందకు వేలాడుతూ ఉండడంతో అటు వైపు వ్యవసాయ పనులకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నార న్నారు. ఆ వైర్లు వేలాడంతో కర్రలను సపోర్టుగా పెట్టారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భహొంందోళనలకు గురవుతున్నార న్నారు.స్తంభాల కోసం విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించు కున్న ఫలితం శూన్యమన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు విద్యుత్ అధికారుల పనితీరు ఉందని, ఏవో సాకులు చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా పొలాల రైతులు వేడుకుంటున్నారని చెప్పారు.ద

## పేద ఇంటి ఆడబిడ్డకు పుస్తె మట్టెల బహుకరణ



**కొల్చారం ( ప్రజాజ్యోతి) మార్చి 2:**

పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహకారం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి అని భాజపా కొల్చారం మండల శాఖ అధ్యక్షుడు పంతులు హరీష్ పేర్కొన్నారు. ఆదివారం నాడు కొల్చారం మండల పరిధిలోని సీతారాం తండా గ్రామంలో సరితా బాయ్ రవికుమార్‌ల కుమార్తె లావణ్య వివాహాని కి తనవంతుగా పుస్తెమెట్టలను బహుకరించారు. అలాగే చిన్న ఘనపూర్ గ్రామంలోని ఎరుకల మరియమ్మ రత్నయ్యల కూతురు వివాహానికి పుస్తె మట్టలను బహుకరించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ గొప్ప మనసున్న వ్యక్తి రాంరెడ్డి రఘువీరారెడ్డి అని నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తె మట్టెలు బహుకరిస్తున్న మహా నాయకుడు రఘువీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, బాబా గౌడ్, పులబోయిన పెంటయ్య, మల్లేష్ యాదవ్, బిజెపి మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు కేతావత్ ఫుల్ సింగ్, సీనియర్ నాయకులు సంతోష్, లాలా సింగ్, రమేష్ మరియు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# హిమాలయ ముస్కాన్ కార్యక్రమానికి పివి సింధు మద్దతు







**శేరిలింగంపల్లి,మార్చి 02 (ప్రజాజ్యోతి):**

చిరునవ్వు అనేది కేవలం వ్యక్తీకరణ కంటే ఎక్కువ ఇది ఆత్మవిశ్వాసం వైపు పిల్లల మొదటి అడుగు. అయినప్పటికీ, భారతదేశంలో వేలాది మంది పిల్లలు పెదవి చీలిక పరిస్థితులతో జన్మి స్తున్నారు. ఇలాంటి పరిస్థితులు వారు తినడానికి, మాట్లాడటానికి, స్వేచ్ఛగా నవ్వడానికి ఆటంకం కలిగిస్తాయి. 2016 నుండి,హిమాలయ వెల్నెస్ కంపెనీ కార్యక్రమం అయిన ముస్కాన్ దేశవ్యాప్తంగా సమగ్ర క్లెఫ్ట్ (పెదవి చీలిక) సంరక్షణను అందించడం ద్వారా మరియు చీలిక పెదవి ఉచిత శస్త్రచికిత్సలకు మద్దతు ఇవ్వడం ద్వారా జీవితాలను మారుస్తోంది. ఇప్పుడు, ముస్కాన్ ప్రముఖ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పివి సింధుతో కలిసి పని చేస్తోంది. హిమాలయ మరియు స్మైల్ ట్రైన్ ఇండియాతో కలిసి ఈ సమస్యపై అవగాహనను విస్తృతం చేయ దానికి, ఎక్కువ మంది పిల్లలు జీవితాన్ని మార్చే చికిత్స పొందేలా వీలు కల్పించడానికి ముస్కాన్ ధైర్యంగా మరో అడుగు ముందుకు వేసింది.సామాజిక ఆశయాల పట్ల నిబద్ధతకు పేరుగాంచిన సింధు, పిల్లల సాధికారత, వారి మొత్తం శ్రేయస్సును నిర్ధారించడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న వ్యక్తి. ముస్కాన్‌తో ఆమె అనుబంధం ఈ కార్యక్రమం పరిధిని మరింత బలోపేతం చేస్తుంది. ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజలు తోడ్పడటానికి ప్రేరణనిస్తుంది. ఈ సదాశయం కోసం సింధు ముస్కాన్‌తో చేతులు కలపడం ద్వారా, పెదవి చీలిక చికిత్స అవసరం గురించి మాత్రమే కాకుండా, సరైన పోషకాహారం, మాట్లాడగలగడం మరియు సమగ్ర అభివృద్ధిని పొందడంలో ఇబ్బందులు వంటి పరిస్థితులతో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొంటున్న విస్తృత ఆరోగ్య సవాళ్ల గురించి కూడా అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా, ప్రతి చిన్నారి కూడా ఆరోగ్యకరమైన విధంగా, మరింత నమ్మకంగా జీవితాన్ని గడపడానికి అవసరమైన సమగ్ర సంరక్షణ పొందేలా చూడాలని ఆమె ఆశిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఒలింపిక్ పతక విజేత పివి సింధు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో ఆత్మవిశ్వాసం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో నొక్కి చెప్పారు. ఈ లక్ష్యానికి తన మద్దతును వ్యక్తం చేశారు. "ఆత్మవిశ్వాసం పిల్లల భవిష్యత్తును రూపొందిస్తుంది – ఇది వారి కలలను నిజం చేసుకోడానికి ప్రయత్నించ డానికి, సంకోచం లేకుండా ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. చిన్నా రులంతా కూడా ఈ విధమైన శక్తి పొందేందుకు అర్హులే. వారు పరిమితులు లేకుండా ఎదగగలరని నిర్ధారిం చడంలో పెదవి చీలిక సంరక్షణకు ప్రాప్యత పొందడం కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలకు అవసరమైన చికిత్సను అందించడం ద్వారా నిజమైన మార్పును తీసుకొస్తున్న హిమాలయ ముస్కాన్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. అవగాహన పెంచడం ద్వారా, మనం మరింత మంది పిల్లలను వారు వృద్ధి చెంద డానికి వీలుగా ఆత్మవిశ్వాసంతో శక్తివంతం చేయవచ్చు. ఈ విషయాన్ని వ్యాప్తి చేయడంలో, మార్పు తీసుకు రావడంలో మాతో చేరాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హిమాలయ వెల్నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి, స్మైల్ ట్రైన్ ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ – రీజినల్ డైరెక్టర్ మమతా కారోల్ లతో అర్థవంతమైన రీతిలో ప్యానెల్ చర్చ జరిగింది. చీలిక పెదవి సమస్య పరిష్కారానికి ప్రారంభ జోక్యం ప్రాముఖ్యతను వారు వివరించారు. సంవత్సరాలుగా ఈ దిశలో ముస్కాన్ యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని వారు తెలిపారు. 2016లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ కార్యక్రమం భారతదేశంలోని 600ం జిల్లాల్లో 2,000 కంటే ఎక్కువ ఉచిత చీలిక శస్త్రచికిత్సలను సులభతరం చేసింది. హిమాలయ వెల్నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ,హిమాలయలో,వెల్నెస్ అనేది ఉత్పత్తులకు అతీతంగా ఉంటుందని మేం నమ్ముతున్నాయిఇది ప్రజల జీవితాల్లో అర్థవంతమైన మార్పు తీసుకురావడం గురించి. పివి సింధు మద్దతుతో, ప్రతి చిన్నారి కూడా ఆత్మవిశ్వా సంతో నవ్వే అవకాశం పొందేలా మరిన్ని కుటుంబాలను చేరుకోవడాన్ని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. 'ప్రతి ఇం ట్లో ఆరోగ్యం, ప్రతి హృదయంలో ఆనందం' అనే మా ఆశయం ఈ కార్యక్రమంతో ప్రగాఢంగా అనుసంధానించ బడి ఉంది. శాశ్వత ప్రభావాన్ని చూపడాన్ని కొనసాగించగలగడం మాకు ఆనందదాయకం" అని అన్నారు.సకాలంలో చికిత్స అవసరాన్ని స్మైల్ ట్రైన్ ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ – రీజినల్ డైరెక్టర్ మమతా కారోల్ నొక్కి చెప్పారు. "సకాలంలో చీలిక చికిత్స పిల్లల చిరునవ్వును పునరుద్ధరించడమే కాకుండా వారు ఆరోగ్య కరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపగలరని కూడా నిర్ధారిస్తుంది. ఈ చికిత్స అవసరంలో ఉన్న పిల్లలు మరియు జీవితాన్ని మార్చే పెదవి చీలిక సంరక్షణ మధ్య అంతరాన్ని తగ్గించడంలో అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. హిమాలయ నిరంతర నిబద్ధత, పివి సింధు మద్దతుతో, మరిన్ని కుటుంబాలను చేరుకోవాలని, ఏ చిన్నారి కూడా చికిత్స చేయని చీలికతో జీవించాల్సిన అవసరం లేకుండా ఉండాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు.

# నహీద్ జహాన్ కు 10000/- రూపాయల ప్రోత్సాహకం

**- 10000/- ప్రోత్సాహకం అందజేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



**మార్చి 2, ఫరూక్నగర్ ( ప్రజాజ్యోతి) ప్రతినిధి:**

మహిళలు, విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో బతకాలంటే ఆత్మ రక్షణకు సంబంధించిన విద్యలలో ఆరితేరి తమను తాము రక్షించుకునే విధంగా బలంగా తయారై మానసికంగా శారీరకంగా అత్యంత దృఢంగా తయారవ్వాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గ్ మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కు నవీన్ రెడ్డి కుంగ్ ఫు పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి సౌత్ జోన్ కు ఎంపికైన కొందుర్గు మండల కేంద్రానికి చెందిన నహీద్ జహాన్( న్యూ మాంక్స్ కుంగ్ ఫు) కు ప్రోత్సాహకంగా 10000/- రూపాయలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కుంగ్ ఫు మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో 45 కేజీల జూనియర్ విభాగం నుండి ఎన్నికైనందుకు నహీద్ జహాన్ కు అభినందనలు తెలియజేస్తూ పోటీలలో మరింత ముందు స్థాయికి వెళ్లాలని, తన సహాయం ఎప్పుడూ ఉంటుందని, అధైర్య పడకుండా అన్ని పోటీలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కొందుర్గు మండల నాయకులు మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మెంత్యాలమాజీ సర్పంచ్ నర్సింలు. చంద్ర శేఖర్, కుంగ్ ఫు రమేష్ మాస్టర్, శ్రీకాంత్, సలీమ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాందేవ్ రావు లో జరిగిన ఉచిత మెడికల్ క్యాంపు విశేష స్పందన



కూకట్ పల్లి, మార్చి 02 (ప్రజా జ్యోతి) : ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంట వరకు నిర్వహించడం జరిగిందని రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు తెలియజేసారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్. శ్వేత డాక్టర్ డి లావణ్యలు ఈ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించడం జరిగింది. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారికి సిటి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ 2000 లకే చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్షలు చేసామని అన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష ల పర్యవేక్షణ లో జరిగింది. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటీఏ, ఐఎంపి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేశామని తెలిపారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక రాయితీ ఇవ్వబడం జరిగిందని డాక్టర్ యోబు తెలియజేశారు. ఈ క్యాంపు లో పాల్గొన్న వారందరు కూడా రాందేవ్రావు హాస్పిటల్ అందిస్తున్న సర్వీసెస్ చాలా అద్భుతంగా, చాలా ఉపయోగకరంగా ఉన్నవని తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. ఇలాంటి సేవలు ఇతర విభాగలలో కూడా మరిన్ని చేయాలనీ ఈ క్యాంపు కు వచ్చిన వారు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ని కోరారు. అందుకు మెడికల్ డైరెక్టర్ కామలాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ క్యాంపు ప్రారంభించిన ప్రముఖ రేఖీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ ఈ క్యాంపు ని ప్రారంభించి నందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. అతి తక్కువ వైద్య ఖర్చులతో సమాజానికి సేవ అందిస్తున్న రాందేవ్రావు హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ క్యాంపులో డిఎంఎస్, అడ్మిన్ మేనేజర్స్, పారా మెడికల్ స్టాఫ్ ని అభినందించారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఘనంగా మాజీ స్పీకర్ జయంతి వేడుకలు



మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 2 : కికే,దుద్దిల్ల శ్రీపాద రావు, మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో యువజన మరియు క్రీడల అధికారి వై.దామోదర్ రెడ్డితో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అల్లాదుర్గం మార్చి 01(ప్రజాజ్యోతి) అల్లాదుర్గంమండల్ 2004-2005 సంవత్సరంలో జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో కలుసుకున్నారు పూర్వ విద్యార్థులంతా జ్ఞాపకాల గుర్తు చేస్తూ గురువులైన విజయ్ కుమార్ రాజేష్ కుమార్ విజయ్ కుమార్ స్వామి రాంచందర్ రావు ఘనంగా సన్మానించారు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా తమ వయసును మరిచి సందడి చేశారు పాఠశాల పరిసరాల నాటి మధుర సంస్మృతులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు నాటి గురువులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు ఈరోజు తమ అనుభవిస్తున్న జీవితమంతా నాటి విద్యా బోధన వలనే సాధ్యమైందని తెలిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, రమేష్ శివకుమార్ మొగులయ్య అనిల్ వెంకటేశం కృష్ణ నర్సింలు వినోద్ ముఖేష్ బీరప్ప మల్లేశం కిష్టయ్య రమేష్ శివరాజ్ రాజు యాదయ్య అమ్మాయిలు వీరమని నరసమ్మ సుజిత సంగీత నవనీత శశికళ నిర్మల మహేశ్వరి శ్రావణి భూలక్ష్మి

# రథోత్సవంలో పాల్గొన్న మేకల కనకయ్య



మర్కూక్ మార్చి 02(ప్రజాజ్యోతి ) సుమారు 500 సం,,లకు పూర్వమే కాకతీయ నిర్మాణ శైలిలో నిర్మితమై నిర్మాణమైన అంగడికి స్థాపురం గ్రామంలో కొలువు దీరిన లయకారుడు, భక్త సులభుడు అయిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవాల లో భాగంగా ఆదివారం రథోత్స వంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కూక్ మండలాధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ ఉమా మహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు తన వంతుగా రూ.5116 ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తాకు ఆలయ ప్రధాన అర్చకులు గుండం భట్ల వెంకట నరసింహా శర్మ,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ జాలని యాదగిరి (సీనియర్ జర్నలిస్ట్ )తో కలిసి అందజేశారు.

# అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



అల్లాదుర్గం మార్చి 01 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ముస్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ గుప్తా, ఉపాధ్యక్షులు నాయకిని నర్సింలులు అన్నారు. అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ లో 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆదివారం సిసి రోడ్ల ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అవేర్నిశలు కృషి చేస్తుందని, గ్రామాల సర్వతోముఖ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని, రెండు లక్షల రుణమాఫీ, ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర అభివృద్ధి తో పాటు, అందోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని, కొనియాడారు.తన రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయా ణం, ఇప్పటికే అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకాలు త్వరలో అమలుచేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షులు టేక్మాల్ వెంకట్, నాయకులు చక్రపాణి ,రాజు మైనుద్దీన్, పుండరీకం, రాజ్ కుమార్,, దుర్గయ్య, కిష్టయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## -మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట మార్చ్ 02( ప్రజా జ్యోతి): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.మండలం లోని వెంకట్రావుపేట కు చెందిన కల్లెపు సత్తమ్మ (70) మరణించగా ఆమె పార్థీవ దేహానికి నివాళి అర్పించి కుటుంబకులను పరామర్శించారు. తనవంతుగా రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, రైతు బంధు మాజీ అధ్యక్షులు బందారు స్వామి గౌడ్, నాయకులు పిట్ల వెంకటయ్య, ఈడుగల్ల పర్శరాములు, ఎర్రోల్ల చంద్రం, సుతారి రాంబాబు,కల్లెపు సత్తయ్య, నవీన్, నరేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలి

**-దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్**



చిన్నకోడూర్ , మార్చి 1(ప్రజా జ్యోతి):

మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పని వద్ద సౌకర్యాలు టెంటు .నీరు. పస్టేడ్ బాక్స్. పని వద్ద ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ మండల నాయకులు రేష్మ ,అశోక్, రాధిక ,మేఘమాల, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**– మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్**



రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన దుడుక బాలమణి – నర్సింలు దంపతుల కుమారుడు వివాహం హైమద్ నగర్ ఫంక్షన్ లో ఆదివారం జరగగా ఈ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట దౌల్తాబాద్ ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు, హనుమంతు రాజు, దుడుక శ్రీనివాస్, దుడుక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మోహన్ రావు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి

ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న దొమ్మాట మాజీ సర్పంచ్ మోహన్ రావు ను మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆదివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో మోహన్ రావు నివాసంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ పరామర్శించారు. మోహన్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్ ప్రమాదం జరగడానికి కారణం జరిగిన తీరును తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. వైద్యుల సలహా మేరకు చికిత్స కొనసాగిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండ మస్జిద్ కు కూల్ వాటర్ ఫిల్టర్ అందజేత

జడ్చర్ల మార్చి 2 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని ఊర్కొండ మండల కేంద్రంలో మజీద్ కు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ సమయంలో చల్లటి మంచినీరు తపలే అనే ఉద్దేశంతో మాదారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి సుమారు 25 వేల విలువగల కూల్ వాటర్ ఫిల్టర్ రంజాన్ తోఫాగా మజీద్ కు అందజేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు గ్రామ ముస్లిం సోదరులు మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లింలకు ఇఫ్తార్ సమయంలో దాహార్తి తీర్చేందుకు కూల్ వాటర్ ఫిల్టర్ ను అందజేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న ధ్యాప నిఖిల్ రెడ్డికు అంతా మంచే జరగాలని



మస్జిద్ లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దలు షబ్బీర్ ఆరిఫ్ జబ్బర్ రఫీ ఫక్రుద్దీన్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఆదినారాయణ రవి వాల్మీకి దయాకర్ భాస్కర్ రాజు కృష్ణయ్య రమేష్ తదితరులు ఉన్నారు.

## కవి గాయకుడు దరువు అంజన్నను పరమర్శించిన ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు సుల్తానా ఉమర్

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి

ఓయూ జేఏసీ చైర్మన్, కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకులు మహమ్మద్ సుల్తానా ఉమర్. ఆదివారం గాజులరామారం హైదరాబాద్ అంజన్న నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి లలితమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు ఓయూ జేఏసీ చైర్మన్ కవి గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి లలితమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. లలితమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో క్రియా



శీలకంగా పోరాటం చేశారని అలాంటి వ్యక్తి తల్లి మృతితో తీవ్ర మనస్థాపన గురయ్యారని, మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, మహమ్మద్ ఇంతియాజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన వధువు కు పుస్తె మట్టెలు అందజేసిన

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామగౌడ్**

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి

నిరుపేద కుటుంబానికి చెందిన వధువుకి పుస్తే మెట్టెలు అందజేసి మానవత్వం చాటుకున్నారు కాంగ్రెస్ నాయకులు పాల రామా గౌడ్. ఆదివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్తారి రాజమణి- రాజయ్య దంపతుల కూతురు పూజ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆడపిల్ల తెలియజేయడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని అలాంటి పరిస్థితులలో మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్తారి రాజమణి రాజయ్య దంపతులు వారి కూతురు పూజా వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఉద్దేశంతో పుస్తే మెట్టెలు అందించడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి, గ్రామ ఉపాధ్యక్షులు నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి, ఈరమైన యాదగిరి, డా.చందు,మాజీ సర్పంచ్ మల్లేశం, కుంటి భిక్షపతి, పెద్ద మల్లేశం, సతీష్, మహేందర్ రెడ్డి, భూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి



స్నేహితులంటే కలిసి తిరగడం చదువుకోవడమే కాదు స్నేహితులు, స్నేహితుల కుటుంబాలు కష్టాలలో ఉన్నప్పుడు మేమున్నామంటూ చేయూతనివ్వడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్ పదవ తరగతి 2007- 2008 బ్యాచ్ కి చెందిన స్నేహితులలో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతోపాటు కలిసి చదువుకున్న బ్యాగరి రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, మా స్నేహితుడు రమేష్ లేని లోటు తీర్చలేనిది, కానీ మా స్నేహానికి గుర్తుగా వారి కుటుంబానికి భరోసాను కల్పించడానికి రూ.41 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. రమేష్ కు భార్య కళ్యాణి ఇద్దరు కూతురులు ప్రణతి, ఐశ్వర్య ఉన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబం తండ్రి లేని ఇద్దరు చిన్న ఆడపిల్లలతో బ్రతుకు పోరాటం సాగించడం కళ్యాణికి తలకు మించిన భారంగా మారింది.వారికి ఇక ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ 2007-2008 బ్యాచ్ స్నేహితులు పంబాల వెంకటేష్, కొంగరి స్వామి, అరికెల కరుణాకర్, సింగరబోయిన ఆంజనేయులు,లోట్ల మధుసూదన్ రెడ్డి, మాదాస్ నర్సింలు గౌడ్, గ్రామస్తులు పుట్ట కరుణాకర్, బ్యాగరి స్వామి, బ్యాగరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నటరాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**- శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 02:**

శివ్వంపేట మండల వి6 వెలుగు సీనియర్ రిపోర్టర్ నటరాజ్ గౌడ్ జన్మదిన సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్లు గాని బైటి శ్రీనివాస్ గౌడ్,పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాటికొండ రాజశేఖర్ గౌడ్, చంద్రకళ శ్రీశైలం,సీనియర్ నాయకులు కృష్ణారావు,రామచంద్ర గౌడ్, యాద గౌడ్,మహేందర్ రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డిలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మగ్దుంపూర్ అనాధాశ్రమంలో నటరాజ్



గౌడ్ అభిమానులు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, జూనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సింలు గౌడ్, ఉపాధ్యక్షులు రాజపేట నగేష్,బాలు నాయక్, సంపత్ సత్యనారాయణ గౌడ్, వెంకట్ స్వామి మల్లేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతారంలో మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

**- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చేవెళ్ల మహిళా ఎస్ఐ వనం శిరీష**

**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):**

అంతారం గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో బిగ్ టీవీ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మేఘ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో గ్రామస్తులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చెశారు. ఈ క్యాంపుకు చేవెళ్ల మహిళా ఇన్స్పెక్టర్ శిరీష అతిథిగా హాజరై ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఆరోగ్య సేవలు నిర్వహిస్తున్న బిగ్ టీవీ మెడికవర్ హాస్పిటల్ సహకారంతో వైద్య సేవలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందాలనే ఉద్దేశంతో యువ నాయకులు వెంకటేష్ బాబు, గణపురం తరుణ్ ప్రత్యేక చొరవ తీసుకోని శిబిరానికి సహకరించడం సంతోషకరమన్నారు. ఈ మెడికల్ క్యాంపు



ముఖ్యంగా వయోవృద్ధులకు టౌన్‌కు వెళ్లలేని వారి ఆరోగ్యానికి తోడ్పడుతుందన్నారు. నిర్వాహకులు సమాజసేవ కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంతారం గ్రామస్తుల ఆరోగ్యరీత్య క్యాంపు ఏర్పాటుకు సహకరించిన కావలి వెంకటేష్ బాబును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొడంగల్ లో "చీత" ఈ- బైక్ షోరూమ్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి



**- కొడంగల్ మార్చ్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :**

పట్టణములో ని ప్రముఖ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ హీబ ఎంటర్ ప్రైసెస్ వారి నూతన చీత ఎలక్ట్రిక్ ఈ- బైక్ షోరూం ను కొడంగల్ మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా హీబ ఎంటర్ ప్రైసెస్ చీత ఎలక్ట్రిక్ ఈ- బైక్ షోరూం యజమాని మొహ్మద్ వికార్ కు శుభకాంక్షలు తెలుపుతూ కొడంగల్ పట్టణము లో ఎలక్ట్రిక్ ఈ- బైక్ షోరూమ్ ప్రారంభించడం సంతోష దాయకం అన్నారు. ప్రస్తుత తరుణంలో ఎలక్ట్రిక్ వాహనాలను అందరు ఇష్ట పడుతున్నారని అన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి తోపాటు టిపిసిసి ప్రతినిధి హాఫిజ్ ఎండీ.యూసుఫ్, మాజీ




సర్పంచ్ రమేష్ బాబు, శేరి బస్వరాజ్ పటేల్ ను ఈ- బైక్ షోరూం యజమాని మొహ్మద్ వికార్ శాలువాలు, పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హీబ ఎంటర్ ప్రైసెస్ షోరూం యజమాని మాట్లాడుతూ చీత ఈ- బైక్ పల్లెలు, పట్టణములో తిరగడానికి, వేగవంతమైన చురుకైనవి అని, వినియోగంలో వేగవంతమైన వృద్ధితో వ్యక్తిగత రవాణా సౌకర్యవంతంగా వుంటాయని, ఎలక్ట్రిక్ స్కూటర్లు వినియోగదారులకు మొత్తం పర్యావరణానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సపూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ అంజాద్, శ్రీకాంత్, మహ్మద్ నిసార్, మహ్మద్ ముఖ్తార్, మహ్మద్ మజర్, అలీ, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తకు ఆర్థికసాయం అందచేత



**కత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి )**

కత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్, బాచుపల్లి సాయినగర్ లోని బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఎండి. సలీం పాషా గారు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారికీ ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 21వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జహంగీర్, బొబ్బా శ్రీను, నాయకులు, మేడ రామ నరసయ్య, జలగం చంద్రయ్య, బాబు మియా కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు ప్రారంభం

**- ఈర్లపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్**



**చేవెళ్ల మార్చి 02 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలము ఈర్లపల్లి గ్రామంలో ఎస్ఆర్ జిసి నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మాజీ సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే యాదన్న సహకారంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. సిసి రోడ్డు నిధులు మంజూరు చెసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు నర్సింలు, కొలగల శ్రీనివాస్, మున్నూరు శివకుమార్, చుక్కల రాఘవేందర్, చుక్కల సురేందర్ గౌడ్, కొండ సురేష్, కొలగల ప్రసాద్, చుక్కల శ్రీహరి, కుమ్మరి శ్రీనివాస్, మైండ్ల రామస్వామి, కులగల భాస్కర్, వనం అనంతరెడ్డి, చుక్కల రాజేష్, పకీర్, ఖాజా, కుమ్మరి బిక్షపతి, పామెన పరమేష్, గోపులారం శివశంకర్ గౌడ్, కులగల రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాంగారి రాములు జన్మదిన వేడుకలు..!




నందిగామ, మార్చ్ 02(ప్రజాజ్యోతి):
నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ జాంగారి రాములు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా మాజీ ఎంపిటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్ శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎర్రగారి రమేష్, తడుకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల మార్చి 2 (ప్రజా జ్యోతి)
నియోజకవర్గంలోని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిడ్జిల్ మండలం మసిగొండ్లపల్లి గ్రామానికి చెందిన మెకానిక్ వెంకటయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆదివారం మసిగుండ్లపల్లి గ్రామం లోని మృతుడి ఇంటికి వెళ్లి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు అదే గ్రామంలో ఇటీవలే మృతి చెందిన రాచలపల్లి చిన్న జంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండలంలోని వివిధ శుభకార్యాలలో హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాండు యాదవ్ మాజీ ఎంపీపీ బరిగిర సుదర్శన్, మాజీ జెడ్పిటిసి శశిరేఖ బాలు, జంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అమర్నాథ్ రెడ్డి, అశ్వక్, మతిన్, ప్రతాప్ రెడ్డి ,జంగయ్య, శ్రీకాంత్, శ్రీను, యాదయ్య, భీమ్ రాజ్, బంగారు ,శ్రీను, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

జగదేవపూర్:మార్చి02(ప్రజాజ్యోతి)



జగదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 6వ తేది గురు వారం వరకు ఉచిత కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని డాక్టర్ సాయి రతన్ తెలిపారు. ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 50% రాయితీపై కంటి అద్దాలను అందజేస్తామ న్నారు. దూరం చూపు, మెడలు లాగుట, దగ్గర చూపు, తలనొప్పి కళ్ళల్లో నీరు కారుట సమస్యలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చూస్తామన్నారు. ఈ అవకాశాన్ని జగదేవపూర్ గ్రామ ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు.

# రెస్క్యూ ఉన్నత అధికారులతో సీఎం సమీక్ష సమావేశం

- టన్నెల్ వద్ద సందర్శించి పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఏజెన్సీలకు కొన్ని సూచనలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఎట్టి పరిస్థితుల్లోనూ రెస్క్ ఆపరేషన్ ఆపకండి
- ఈ ఘటనను కేస్ స్టడీగా తీసుకొని పురోగతి సాధించాలి
- మృతదేహాలను తీసేంతవరకు శ్రమించాలి
- సహజ సంఘటనపై ప్రభుత్వంపై బురద చల్లడం సరైనది కాదు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం
- మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి



నాగర్ కర్నూల్ మార్చ్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నల్లో గత నెల 22వ తేదీన సొరంగం ప్రదేశం వద్ద ఆదివారం సాయంత్రం సందర్శించి, ఉన్నత అధికారులతో మంత్రులతో కలిసి సొరంగం లోపల వెళ్లి అన్ని కోణాల్లో పరిశీలిస్తూ, ఉన్నత రెస్క్ బృందాలతో ఘటనకు సంబంధించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం సొరంగం వద్ద ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశంలో ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో జరిగిన ఘటనపై ఉన్నత ఎన్ డి ఆర్ ఎఫ్ ,జిఎస్ఆర్ఐ , 11 ఏజెన్సీల ఉన్నత అధికారులు జరిగిన సంఘటనపై సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. సమీక్షలో భాగంగా ఎన్ డి ఆర్ ఎఫ్ ఆర్మీ ఎన్ జి ఆర్ ఐ వివిధ ఏజెన్సీ ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ ఆపకూడదని ఆదేశించారు, మధ్యలో వెళ్ళిపోతే ఇన్ని ఏజెన్సీలను రప్పించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఇన్ని ఏజెన్సీలో వచ్చి ఈ సొరంగంలో రెస్క్యూ చేస్తున్నారని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని ఏజెన్సీల అధికారులు దీని కేస్ స్టడీగా తీసుకుంటూ ఈ ఆపరేషన్లో పురోగతి సాధించాలని సంబంధిత ఏజెన్సీ అధికారులకు సూచించారు. సొరంగంలో జరిగిన ఘటనపై అన్ని కోణాల్లో సహాయక చర్యల గురించి ఆలోచించి, మృతదేహాలను వెలికి తీసేంతవరకు విశ్రమించకూడదని పేర్కొన్నారు. సొరంగంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టాలని బృందాలకు తెలిపారు. అదేవిధంగా టిబిఎం మెషిన్ పూర్తిగా ధ్వంసం అయిందా, దాని విడిభాగాలను ఎలా బయటికి తెస్తున్నారు, కన్వేరా బెల్టు రిపేర్ త్వర తగిన చేయాలని సహాయక చర్యలు ఏ విధంగా చేస్తున్నారు. రెస్క్యూలో పురోగతి సాధించాలన్నారు. ఈ రిస్క్ ఆపరేషన్లో నిపుణులు కలిగి ఉన్న ఏజెన్సీలను పిలిపించు కోవాలని ఉన్నత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలకు నాలుగువేల క్యూసెక్కులతో నీళ్లతో సొరంగం మార్గాన 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వచ్చే విధంగా త్వరగా సొరంగం పనులు పూర్తి చేసి చేసి నల్గొండ ఉమ్మడి జిల్లాకు త్రాగునీళ్లు సాగునీళ్లు అందించడమే ఏకైక లక్ష్యంగా, ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టే విధంగా పనులు ప్రారంభించగా విపత్తు వల్ల సొరంగం కూలిపోవడం దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ విపత్తు సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షాలు సూచనలు ఇవ్వకుండా, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. సొరంగంలోపల మృతదేహాల గుర్తింపు పూర్తిగా కొలిక్కి రాలేదని, సొరంగం లోపల రిస్క్ కొనసాగుతుందని పూర్తి సమాచారం మేరకు ప్రభుత్వ పరంగా ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మీడియా ద్వారా తెలిపారు. దేశం నుంచి తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన కార్మికులకు ఉన్నత ఉద్యోగులకు మృతుల కుటుంబాలకు, సమయ సందర్భం బట్టి అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఘటన జరిగి 11 రోజులు అయితున్న కేవలం పనుల్లో అంతరాయం ఏర్పడుతుందని సెక్యూరిటీ పరంగా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని తద్వారా సంఘటన స్థలానికి రాలేదని పేర్కొన్నారు. దానికి ప్రతిపక్షాల నాయకులు ముఖ్యమంత్రి రాలేదని రాద్ధాంతం చేయడం సరైనది కాదని దుయ్యబట్టారు, ఇదే ఎస్ఎల్బిసి విద్యుత్ లెఫ్ట్ కెనాల్ లో సంఘటన జరిగినప్పుడు హరీష్ రావు ఎక్కడ ఉన్నాడని సీఎం రేవంత్ రెడ్డి మీడియా ద్వారా ప్రశ్నించారు. భవిష్యత్తులో టన్నెల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా దేశంలోని రెస్క్ ఏజెన్సీల ద్వారా సహాయ సహకారాలు తీసుకుంటామని, సొరంగంలో మళ్ళీ ఎలాంటి ప్రాణహాని జరగకుండా, చర్యలు చేపట్టి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆర్మీలో పనిచేశారని ఆయన నాకన్నా ఎక్స్పర్ట్ అని దేశంలోనే అన్ని ఏజెన్సీలలో మాట్లాడి ఘటన జరిగిన వెంబడి సొరంగంలో సహాయక చర్యలు చేపట్టారనిఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఏజెన్సీలో ఉన్న అధికారులు నిపుణులు కలెక్టర్, ఎస్పీ తదితరులు ఉన్నారు

# కుమ్మెర ఆలయ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



నాగర్కర్నూల్, మార్చి 2 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కొమ్మెర గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవాలయం లో నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి గతంలో కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాబోయే రోజులలో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో, పాటు గ్రామ అభివృద్ధికి కూడ నిరంతరం పాటుపడతానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ ఎంపిటీసీ సంతోష్ రెడ్డి, తుకారం రెడ్డి, కారుకొండ మాజీ ఎంపిటీసీ మిద్దెమల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే
- సంప్రదాయబద్ధంగా సగౌరవంగా టీచర్లకు స్వాగతం
- సమ్మేళన వేదికపై టీచర్లకు ఘనంగా సన్మానం



**యాచారం, మార్చి 02 (ప్రజాజ్యోతి):**

పదవ తరగతి వరకు ఒకే చోట విద్యనభ్యసించిన వారంతా దాదాపు 24 ఏళ్ల అనంతరం ఒకే చోట కలిసి ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. రంగాపూర్ జడ్పీ హైస్కూల్ లో 2001 - 2002 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం గున్గల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. టీచర్లను విద్యార్థులు సంప్రదాయబద్ధంగా తాళాలు, వాయిద్యాల చప్పుళ్లతో పుష్పగుచ్ఛాల ద్వారా సమ్మేళన వేదిక పైకి సగౌరవంగా ఆహ్వానించారు. విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనంద పరవశంతో గడిపారు. జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే అన్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డామని అన్నారు. అనంతరం విద్యా నేర్పిన గురువుల్ని సన్మానించారు. నాడు తమ వద్ద విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడడం గర్వంగా భావిస్తున్నామని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు ఆజామ్ ఖాన్, ప్రేమాకర్ రెడ్డి, అక్బర్, గోవర్ధన్, సునీల్ కుమార్, శైలజ, విల్సన్, దశరథ, దిలీప్ రెడ్డి, గురువారెడ్డి,యాదగిరి చారి, పూర్వ విద్యార్థులు డి శ్రీనివాస్, చంద్రశేఖర్ సుజాత, ఎంజ్యోతి, విమల, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే ఫెస్టివల్

**చేవెళ్ల మార్చి 02(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే పురస్కరించుకొని కళాశాల ఆవరణలో యూత్ ఇండియా (ఎన్ జిఓ) తరపున రోడ్డు భద్రత వివరాలు జీవ నైపుణ్యాలు (సీపీఆర్ విధానాలు) "కార్డియో పల్మోనరి రిసుజైటేషన్" మొదలైనవి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. యూత్ ఇండియా సభ్యులు డాక్టర్ పూర్ణిమ సయ్యద్ సుల్తాన్ విద్యార్థులతో కలిసి స్వయంగా కార్యశాల నిర్వహింప జేశారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు తెలుసుకోవడం వలన వారు సమాజ ప్రగతిలో విశేష చొరవ తీసుకోవడం వల్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రాథమిక చికిత్స ద్వారా బాధితులు ఏ విధంగా తమ ప్రాణాలు కాపాడుకోగలరన్న విషయంపై అవగాహన కలిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య నారాయణ, డా. రమేష్ డా. మాలిక్, డా. ప్రణీత, అతిథి అధ్యాపకులు డాక్టర్ వేణుగోపాల్, రాగిణి, నాగమణి పాల్గొన్నారు.



# ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలి

**కోడంగల్ మార్చ్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :**

ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కోడంగల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం అందించారు, ఎన్నికల సమయంలో కామారెడ్డి లో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ముదిరాజులను బిసి-డి నుంచి బీసీఏలోకి మార్చుతామని హామీ ఇచ్చారని వెంటనే అమలు చేసే విధంగా చూడాలని తెలిపారు, ముదిరాజులు బి సి డి లో కొనసాగడంతో నష్టపోతున్నామని తెలిపారు, కోడంగల్ లోని ముదిరాజు భవనానికి స్థలం కేటాయించారని దాని నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ముదిరాజ్ సంఘం కొడంగల్ మండల అధ్యక్షులు వెంకటయ్య తెలిపారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలయ్య.వెంకట్. నర్సప్ప. నర్సిములు. బాల్ రాజు. వెంకట్ రాములు. సత్యపాల్. రామ చందర్. హనుమయ్య.పకిరప్ప.కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు క్రీడా నైపుణ్యాలకు వేదిక కావాలి మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్

- ఏపీఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- తల్లి రూప్లి బాయి స్మృత్యర్థమై క్రీడా పోటీలు



**యాచారం మార్చి 02 (ప్రజాజ్యోతి):**

క్రీడాకారుల క్రీడలు క్రీడా నైపుణ్యాల ప్రదర్శనకు వేదిక కావాలని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యావత్ రాజు నాయక్ అన్నారు. రాజు నాయక్.. తన తల్లి రూప్లీ భాయి స్మృత్యర్థం ఆదివారం అయ్యవారిగూడలో క్రీడా వీరాభిమానుల కోరిక మేరకు ఎపిఎల్ - సీజన్ 5 క్రికెట్ టోర్నమెంటును రాజు నాయక్ తన మిత్రుడు సుమన్ కలిసి ప్రారంభించారు. క్రీడాకారులు క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి మరింతగా రాణించాలన్నారు. యువత ప్రధానంగా చదువుకు ప్రాధాన్యతనిస్తూనే క్రీడల పట్ల మక్కువ ఎక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడల్లో నిరంతర సాధన పట్టుదల క్రీడాకారుల్ని విజయతీరాలకు చేరుస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సహజంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని పొందాలన్నారు. క్రీడల్లో రాణించేలా తన సహకారం యువతకు వెన్నంటే ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల ప్రధాన కార్యదర్శి వర్త్యావత్ గణేష్, నాయకులు మండలి గోపాల్, మాజీ వార్డు సభ్యులు బుగ్గరాములు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూరారం గజానంద్ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్ మార్చ్ 2(ప్రజా జ్యోతి)**

సూరారం యూత్ బజరంగ్ దళ్ నాయకులు గజానంద్ జన్మదిన వేడుకలు విశ్వకర్మ కాలనీ ప్రెసిడెంట్ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఆయన మిత్రులు తో పాటు కలిసి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికి ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు గజా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్ల సంతోషంగా జీవించాలని కోరుకున్నారు.కాలక్రమేణా విధి నిర్వహణలో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ కాలనీ కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి , వారల నవీన్ , ఏరుకుల్ రాజు , రాజు గౌడ్ , జైరామ్ , మల్లారెడ్డి , శివ కుమార్ , అశోక్ , షఫీ , జగన్ , పవన్ , అభిలాష్ , తదితురులు పాల్గొన్నారు.

## అడవిల మైసమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న నాయకులు



**కొడంగల్ మార్చ్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :**

కోడంగల్ మండలము మైసమ్మ తాండ గ్రామపంచాయతీ లో మూడు రోజుల అడవిల మైసమ్మ తల్లి జాతర మహోత్సవంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, మైసమ్మ తాండ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, చిట్లపల్లి మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి తదితరులు అడవిల మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పీల్డ్ అసిస్టెంట్ జోగురాములు మృతి

శివ్వంపేట ప్రజా జ్యోతి మార్చ్ 02:



గత నాలుగైదు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన మండలంలోని పిల్లుట్ల గ్రామం లో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జోగు రాములు (48) గత కొన్ని సంవత్సరాలనుండి ఉపాధి హామీ పథకములో పీల్డ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ పనులు చేయిస్తున్నాడు. గత సంవత్సరం పేరాలసిస్ వచ్చి అనారోగ్యం బారిన పడగా వెంటనే స్పందించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించగా ఆరోగ్యం కొంత నయమయి పనులు చేసు కోగలిగాడన్నారు. గత నాలుగైదు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పీల్డ్ అసిస్టెంట్ ను ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం రాములు మృతి చెందినట్లు తెలిపారు. అందరిలో కలుపుగోలుగా ఉండే పీల్డ్ అసిస్టెంట్ రాములు మృతితో పిల్లుట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సరూర్నగర్ స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండరీ కప్



ఎల్బీనగర్ మార్చి 02 (ప్రజా జ్యోతి)

సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రోజు సుమన్ తల్వార్ లెజెండరీ కప్2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ విచ్చేయగా తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ఇండియన్ షాటు ఖాన్ కరాటే దు ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో విజయదుందుభి మోగించిన న విద్యార్థులకు సినీ నటులు సుమన్ తల్వార్ చేతుల మీదుగా ట్రోఫీలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినిలు మనోధైర్యాన్ని కోల్పోకుండా శారీరక దృఢత్వాన్ని కరాటే పెంపొందించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తగిన గౌరవ మర్యాదలు అందించడం తో పాటువారి ఆశయ సాధనకు కృషి చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే రాజు, టోర్నమెంట్ డైరెక్టర్ షిహాన్ నరేందర్, ఎం నర్సింగ్ సన్ సాయి బ్లాక్ బెల్ట్, కే.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం ఎడుటెక్ 18 వ స్కిల్ కార్నివాల్ ప్రారంభం

సోమాజిగూడ, మార్చి2(ప్రజాజ్యోతి) :



విభిన్న శ్రేణి నైపుణ్యం కలిగిన విద్య సంస్థగా అభివృద్ధి, అమలులో ప్రత్యేకత కలిగి నైపుణ్య పాఠ్యాంశాల సంస్థగా పేరుగాంచిన విశ్వం ఎడుటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదివారం హైదరాబాద్ లో 18వ స్కిల్ కార్నివాల్ ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి మాజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్, లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ (ఐఎఎస్) కోలాసాని తులసి విష్ణు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ పాల్గొని ప్రసంగించారు. ఎంపిక ప్రక్రియ వివిధ కఠినమైన దశల ద్వారా వెళ్ళిన తరువాత, ఐదు రాష్ట్రాలలో 7వేల పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు ఈ జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించారని, ఇందులో అబాకస్, వేద గణిత మరియు స్పెల్లింగ్ బీ ఉన్నాయని, ఈ ఎంపిక ప్రక్రియలో పాఠశాల స్థాయిలో 5లక్షల మంది విద్యార్థులు, జిల్లా స్థాయిలో జిల్లాకు దాదాపు 800 మంది విద్యార్థులు, రాష్ట్ర స్థాయిలో రాష్ట్రానికి 800 మంది విద్యార్థులు ఉన్నారని విశ్వం ఎడుటెక్ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరి చరణ్ వివరించారు. విశ్వం ఎడుటెక్ జాతీయ విజేతలను విదేశాలలో ప్రయాణించడానికి, అంతర్జాతీయ అబాకస్ పోటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని, వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి వారికి ప్రపంచ వేదికను అందిస్తుంది అని వారు పేర్కొన్నారు. విశ్వం ఎడుటెక్ న్యూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపి) 2020 ప్రోగ్రామ్ ఫైనాన్షియల్ లిటరసీ అండ్ ఎంటర్ప్రె న్యూర్షిప్ను కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ. కె12 విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత వ్యవస్థాపకత కార్యక్రమం అవసరమని నొక్కిచెప్పారు. ఇది పెరుగుతున్న సంక్లిష్టమైన ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని నావిగేట్ చేయడానికి అవసరమైన క్లిష్టమైన నైపుణ్యాలను కలిగి ఉందన్నారు. డబ్బు నిర్వహణ, బడ్జెట్ ఆర్థిక నిర్ణయం తీసుకోవడాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, విద్యార్థులు వ్యక్తిగత ఆర్థిక స్వాతంత్ర్యానికి అవసరమైన సాధనాలను పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమం వ్యవస్థాపక ఆలోచనను ప్రోత్సహిస్తుందని, సృజనాత్మకత, సమస్య పరిష్కార భవిష్యత్ కెరీర్ విజయానికి అమూల్యమైన క్లిష్టమైన నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది అని డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ తెలిపారు.

# బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

హుస్నాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి):




ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత మెడికల్ క్యాంపులు ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసు కోవడానికి ఉపయోగపడతాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ లోని రైతు బజార్లో బిగ్ టీవీ ఆధ్వర్యంలో సివిఎం హాస్పిటల్ కరీంనగర్, బాలవికాస సహకారంతో నిర్వహించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో సుమారు 110 మందికి వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలకు బిపి, షుగర్ టెస్ట్ చేసి వారికున్న ఆరోగ్య సమస్యలను నివృత్తి చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇతర దేశాల్లో ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త, మూత్ర, గుండె పరీక్షలు చేసుకుంటారని మన దగ్గర కేవలం అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ సమయాన్ని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారని ఇటువంటి మెగా హెల్త్ క్యాంపులలో ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బిగ్ టివి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం 100కు పైగా ఒకే రోజు ఉచిత మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. తాత్కాలిక ఆరోగ్య సమస్యల కోసం ఇక్కడ మెరుగైన వైద్య సేవలను అందించి ఉచిత మందులు పంపిణీ చేయడం అదేవిధంగా ఏమైనా దీర్ఘకాలిక సమస్యలు ఉన్నట్లయితే వారి హాస్పిటల్లో సేవలు అందించ డానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్లు బిగ్ టీవీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎప్పుడు చేయడానికి ముందుం టామని సివిఎం హాస్పిటల్ చైర్మన్ చట్ల శ్రీధర్ అన్నారు. పట్టణంలోని మహిళలకు వివిధ రకాలైన సమస్యల కోసం ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణులు వచ్చి పలు సూచనలు, సలహాలు, వైద్య సేవలు అందించడం తోపాటు ఉచితంగా మందులు ఇవ్వడం, ఇటువంటి సేవా కార్యక్రమాలు ముున్ముందు కూడా చేయాలని హుస్నాబాద్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్ అన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో సివిఎం హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చట్ల శ్రీధర్ ఎండి జనరల్ మెడిసిన్, డాక్టర్ సుస్మిత చట్ల గైనకాలజీ డాక్టర్ చట్ల సుస్మిత, డిఎమ్ఓ డాక్టర్ సువర్ణ డిఎమ్ఓ, సివిఎం హాస్పిటల్ ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి, సివిఎం హాస్పిటల్ సిబ్బంది శివరాం, రజిత, శిరీష, హుస్నాబాద్ బాలవికాస బాధ్యులు జ్యోతి, నిర్మల, శ్రీమతి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి హసన్, పున్నసది, కమల, రాజయ్య, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన

జహీరాబాద్, మార్చ్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1994 - 94 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాటి గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. 30 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరి కొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులు పాపిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్లేశం, అజుముద్దీన్, చంద్రశేఖర్, మాణిక్యప్రభు పాదాలకు నమస్కరించి ఆశీర్వచనలు తీసుకుని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అంద జేశారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు ఆర్ నర్సింలు, విజయేందర్ రెడ్డి, శశికళ, అమరావతి, అస్లాం, రిహానా, నాగన్న, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, విజయ్ కుమార్, ముక్తార్, అనిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర సంవత్సరాల్లో మామునూరు విమానాశ్రయం పూర్తి చేస్తాం

**వరంగల్ (మామునూరు)** ఎయిర్‌పోర్టు క్లియరెన్స్ శుభవార్తను తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉందని, భూసేకరణ పూర్తయిన రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు క్లియరెన్స్ రావాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని, తన హయాంలో ఇది జరగడం సంతోషంగా ఉందని అన్నారు. కవాడిగూడలోని కేంద్ర ప్రభుత్వ సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి తో పాటు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వరంగల్ ఎయిర్‌పోర్టు గతంలో ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా ఉండేది అని, 1981 వరకూ అక్కడ ఏదో ఒక కార్యకలాపం జరుగుతూ ఉండేది అని ఆయన అన్నారు. చిన్న చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని తెలిపారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో విమానాశ్రయం విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు 2800 మీటర్ల రన్వే అవసరం. 280 ఎకరాలు అదనంగా భూసేకరణ అవసరమని కేంద్రం నుంచి ప్రతిపాదనలు పంపాం. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేస్తే విమానాశ్రయం పనులు వేగవంతం అవుతాయి. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఎన్వోసీ తీసుకొని క్లియరెన్స్ ఇచ్చాం. భద్రాద్రి విమానాశ్రయం విషయంలో గతంలో ఒక స్థలాన్ని ప్రతిపాదించారు. గతంలో సూచించిన స్థలం అనువుగా లేదని , మరో స్థలం ప్రతిపాదించారు. భద్రాద్రి విషయంలో కొత్త స్థలంపై ఫీజిబులిటీని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయి. వరంగల్ లో టెక్టైల్స్ కి, విద్యా రంగం కి అపారమైన అవకాశాలు ఉన్నాయి. విమానశ్రేయ ఏర్పాటుతో ఆ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవ్వనుందని మంత్రి అన్నారు.

వరంగల్ విమానాశ్రయాన్ని ఉడాన్ స్కీమ్ తో అనుసంధానం చేస్తూ.. కమర్షియల్ ఆపరేషన్స్ కు సంబంధించి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, చరిత్రాత్మకమైన ఓరుగల్లు పట్టణానికి విమాన సేవలను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని, ఇందులో భాగంగానే.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ శివారులోని మామునూరు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని అన్నారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల వరంగల్ లో ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు తెలంగాణ ప్రజలకు ఉన్న చిరకాల కోరిక అని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యానికి ముందు దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయంగా వరంగల్ (మామునూరు) ఎయిర్ పోర్టుకు గుర్తింపు ఉంది. అంతటి పురాతనమైన ఈ విమానాశ్రయానికి పునర్వైభవం కల్పించడం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. వరంగల్లుకు కాకతీయుల నాటి వైభవాన్ని కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. ఇందుకు గాను గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి, విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు గారికి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తెలంగాణలోని వరంగల్, భద్రాచలం, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి ద్వితీయశ్రేణి నగరాల్లో విమాన సదుపాయాలను కల్పించేందుకు మోదీ ప్రభుత్వం కృషిచేస్తోంది. పర్యాటకం, వాణిజ్యం కోసం వరంగల్‌తో అనుసంధానత కోసం వివిధ ఎయిర్‌లైన్స్ తోనూ చర్చలు ప్రారంభిస్తాం. ఈ మామునూరు విమానాశ్రయం పునర్వినియోగంలోకి తీసుకురావడం ద్వారా.. వరంగల్ చుట్టుపక్కల ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడనున్నాయని శ్రీ కిషన్ రెడ్డి అన్నారు.

# మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు...

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు, ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా ఒకటేమిటి వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు ఈజీగా దొరుకుతున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండం కూడా మరో హైలెట్ గా చెప్పవచ్చు.సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. కానీ మట్టి పాత్రల విషయంలో అలా కాదు. అదుబాటు ధరలలోనే మట్టి పాత్రలు దొరికేస్తున్నాయి. ఈ పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉడుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని మరోవైపు పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్‌డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళ్లు.ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుంది. బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి మరుసటి రోజూ తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుందని నాన్ ప్రియులు చెబుతున్నారు. మట్టి పాత్రల్లో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు. వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది. ఇలా జాగ్రత్తగా వాడితే మట్టిన మంచిన ఆరోగ్యం లేదు.అందుకే నెమ్మదిగా మట్టి పాత్రలకు అలవాటు పడుతున్నారు ప్రజలు. అవగాహనా పెరగడంతో రోజురోజుకూ వీటి వాడకం పెరుగుతోంది.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయె కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. వ